832) బౌళి

**********************************************************************************************************



**********************************************************************************************************

ప|| పెట్టనికోటిందరికి పెండ్లికొడుకు బొమ్మ | బెట్టె నసురులకెల్ల పెండ్లికొడుకు ||

చ|| పెల్లగించి భూమెత్తీ పెండ్లికొడుకు వాడె | పిల్లగోవి రాగాల పెండ్లికొడుకు |
పెల్లైన యీవుల పెండ్లికొడుకు | పిల్లదీపు పెన్నుద్ది పెండ్లికొడుకు ||

చ|| పెంచెపు శిరసుపాగ పెండ్లికొడుకు గుం- | పించిన కోపగించీ పెండ్లికొడుకు |
పెంచకప్పుడే పెరిగె పెండ్లికొడుకు వల- | పించె చక్కనిసిరి పెండ్లికొడుకు ||

చ|| యింటిపెరుగులదొంగ పెండ్లికొడుకు భూమి | బెంటి పోతుల గూరిచె పెండ్లికొడుకు |
గెంటులేని వేంకటగిరిమీదను వాడె | పంట వెట్టుకున్న వాడు పెండ్లికొడుకు ||